teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 110 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 28 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## వికసిత్ భారత్, మాజీ సైనికుల సంక్షేమంపై జాతీయ కాన్క్లేవ్

**సదస్సు 2025ను ప్రారంభించనున్న రాజ్‌నాథ్ సింగ్**



న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): మాజీ సైనికుల సంక్షేమ శాఖ నిర్వహించే నేషనల్ కాన్క్లేవ్ 2025 ను సోమవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశం "వికసిత్ భారత్ మరియు మాజీ సైనికుల సంక్షేమం" అనే అంశంపై

మిగతా 5 లో


## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ షెడ్యూల్ విడుదల

- ఈ నెల 29 నుంచి విచారణ ప్రారంభం
- తొలి రోజు నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు స్పీకర్ సమన్లు



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదలైంది. సోమవారం (29) నుంచి అనర్హత పిటిషన్లపై విచారణ ప్రారంభం కానుంది. అనర్హత పిటిషన్లపై సోమవారం నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేయనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను విచారించనునున్నారు. 12 గంటలకు

మిగతా 2 లో




# రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా


**ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం**

**ఎన్నికల డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వానికి అందజేత**

**రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం**



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుంది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు రాష్ట్ర సర్కారు శుక్రవారం జీవో విడుదల చేయడంతో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఈ మేరకు శనివారం ఎన్నికల డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రభుత్వానికి అందజేశారు.



## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి

జనసేనాని పవన్ కళ్యాణ్ పిలుపు

వర్షాలు, మూసీ ఉప్పొంగడంపై స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం

.. వివరాలు 2లో



## కమీషన్లకు ప్రభుత్వం మరో కుట్రకు ప్లాన్

వేల కోట్ల పనులను అనుచరులకు కట్టబెట్టే యోచన

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణలు

.. వివరాలు 2లో

## రాష్ట్రంలో భారీగా ఐపీస్, ఐఏఎస్‌ల బదిలీలు



హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్

ఈ మేరకు సీఎస్ అధికారిక ఉత్తర్వులు జారీ

02

## HSRP నంబర్ ప్లేట్‌పై తెలంగాణ రవాణా శాఖ కీలక ప్రకటన

- సెప్టెంబర్ 30 డెడ్‌లైన్ వదంతులు అవాస్తవం
- ఆందోళన వద్దు అని క్లారిటీ




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): ప్రస్తుతం ప్రభుత్వం పాత వాహనాలకు హెచ్‌ఎస్‌ఆర్పీ నంబర్ ప్లేట్ బిగించేందుకు ఎటువంటి గడువు విధించలేదని తెలంగాణ

మిగతా 2 లో

## భవిష్యత్ తరాల అవకాశాల కోసం కొత్త నగర నిర్మాణం

**భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సర్కార్ ప్రణాళికలు**



02



## గ్యారెంటీ కార్డు వర్సెస్ బాకీ కార్డు

- పీక్స్‌కు చేరుకున్న తెలంగాణ రాజకీయం
- ఒక్కొక్కరికీ రూ. 55 వేల బాకీ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ 'బాకీ కార్డు' అస్త్రం
- ఎన్నికల హామీలపై కేటీఆర్ కొత్త ప్రచారం

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయాలు పీక్స్ కు చేరుకుంటున్నాయి. ఓ వైపు జూబ్లీహిల్స్ స్థానానికి బైపోల్ మరో వైపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు వేగంగా జరుగుతున్న వేళ ప్రధాన పార్టీల మధ్య

మిగతా 2 లో






02

## పండుగ సెలవులు, వర్షం దెబ్బ

**"హైవేలపై భారీగా ట్రాఫిక్ జామ్"**

జాతీయ రహదారులపై కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు

## పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారు

సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సంచలన ఆరోపణలు

మూసీ ఉధృతిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హాట్ కామెంట్స్




02

## ఉద్యోగం కావాలంటే నైపుణ్యం తప్పనిసరి




02

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా 65 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు
- ఏటీసీ ప్రారంభించిన ముఖ్యమంత్రి

# రాష్ట్రంలో మోగిన "స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా"

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుంది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు రాష్ట్ర సర్కారు శుక్రవారం జీవో విడుదల చేయడంతో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఈ మేరకు శనివారం ఎన్నికల డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రభుత్వానికి అందజేశారు. మొత్తం రెండు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తామని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్లుగా తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో మార్పులు, చేర్పులు చేసి సాయంత్రానికి ఎన్నికల ప్రకటన చేసే అవకాశం ఉంది. కాగా, మరికొద్దిసేపట్లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల సన్నద్ధతపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా




రావు, డీజీపీ జితేందర్‌తో భేటీ కాబోతున్నారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సమ్మతి తెలియజేస్తూ ఆర్డర్ కాపీ అందజేయనున్నారు. ఏయే జిల్లాల్లో ఎన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలు ఉన్నాయి. ఎంతమంది ఎన్నికల సిబ్బంది అవసరం? ఎన్ని విడతల్లో ఎన్నికల నిర్వహణ పూర్తి చేసే అవకాశం ఉంది లాంటి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. ఇప్పటికే బీసీ డెడికేటెడ్ కమిషన్ రిపోర్టు ఆధారంగా బీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేసిన విషయం తెలిసిందే.

## కమీషన్లకు ప్రభుత్వం మరో కుట్రకు ప్లాన్



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని టూరిజం అభివృద్ధి పేరిట కమీషన్లు దండుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో కుట్రకు ప్లాన్ చేస్తోందని బీఆర్ఎస్ నేత, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. పెట్టారు. ఏకంగా 15వేల కోట్ల పనులు అప్పనంగా అప్పగిస్తూ మరో స్కాంకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపిందని అన్నారు. లక్షల కోట్లు విలువజేసే వేలాది ఎకరాల భూములను తన అనుయాయులకు ధారాదత్తం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓపెన్ బిడ్లు పిలవలేదు. అధికంగా బిడ్ దాఖలు చేసిన వారికి పనులు అప్పగించాల్సి ఉన్నా ఎక్కడా నిబంధనలు పాటించలేదు. ఇద్దరు, ముగ్గురిని మాత్రమే కన్సల్టెంట్స్‌గా పెట్టుకొని పనులను సీక్రెట్‌గా కట్టబెట్టారు. ఇందులో ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? ప్రభుత్వ భూములను, ప్రజా ధనాన్ని ఎవరికి దోచి పెడుతున్నారు?. లగ్జరీ వెల్ నెస్ రిసార్ట్స్, వైన్ యార్డు రిసార్ట్స్, లగ్జరీ హెూటల్స్, వాటర్ ఫ్రంట్ రిసార్ట్స్, అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, థీమ్ పార్కుల అభివృద్ధి పేరిట మీరు చేస్తున్నది ముమ్మాటికీ స్కామే కమీషన్ల దందానే. ఈ స్కాం సంబంధించిన పూర్తి వివరాలను ఆధారాలతో సహా త్వరలో బయటపెడుతాం అని హరీష్ రావు కీలక ప్రకటన చేశారు. అధికారం శాశ్వతం కాదు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. ఈ దోపిడీలో భాగమైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదు. ఈ మొత్తం స్కాంపై విచారణ జరిపిస్తాం. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పబ్లిక్ మనీని రికవరీ పెడుతమని హెచ్చరిస్తున్నాం అని ప్రకటనలో హరీష్ రావు పేర్కొన్నారు.

## భవిష్యత్ తరాల అవకాశాల కోసం కొత్త నగర నిర్మాణం

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ సమీపంలో భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో రేవంత్ సర్కార్ కొత్త నగరాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోన్న విషయం తెలిసిందే. భవిష్యత్ తరాలకు అవకాశాలను క్రియేట్ చేయడం కోసం ఈ సిటీని నిర్మించ తలపెట్టారు. ఈ భారత్ ఫ్యూచర్ సిటీని నేడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఉదయం 11 గంటలకు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవన నిర్మాణానికి పునాది రాయి వేస్తారు. రావిర్యాల నుంచి ఆమనగల్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణానికి భూమిపూజ చేస్తారని సంబంధిత అధికారులు తెలిపారు.

## HSRP నంబర్ ప్లేట్‌పై తెలంగాణ రవాణా శాఖ కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి

రవాణా శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు శనివారం రవాణా శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబర్ 30 లోగా HSRP నంబర్ ప్లేట్ తప్పనిసరిగా బిగించకపోతే ఆర్టీఏ, ట్రాఫిక్ అధికారులు జరిమానాలు విధిస్తారు అనే వార్తలు వాస్తవం కావు అని క్లారిటీ ఇచ్చింది. ప్రభుత్వం నుంచి గడువు సంబంధిత అధికారిక ఉత్తర్వులు ఇంకా రవాణా శాఖకు అందలేదని తెలిపింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో మాత్రమే ఉందని తెలిపింది. కాబట్టి వాహనదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రవాణా శాఖ వివరణ ఇచ్చింది. అదేవిధంగా, HSRP నంబర్ ప్లేట్ బిగిస్తామని కొంతమంది నకిలీ వెబ్‌సైట్లు ప్రచారం చేస్తున్నాయని, వాటిని నమ్మరాదని సూచించింది. అలాగే ఆర్టీఏ చలాన్ల పేరిట వచ్చే అనుమానాస్పద లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదని తెలంగాణ రవాణా శాఖ సూచించింది.

## పండుగ సెలవులు, వర్షం దెబ్బ

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): వీకెండ్, జూనియర్ కాలేజీలకు కూడా శనివారం నుంచి పండుగ సెలవులు ప్రకటించడంతో హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్లేవారు హైవేపై క్యూ కట్టారు. సొంత వాహనాల్లో సొంతూళ్లకు పయనమవ్వగా హైదరాబాద్ - విజయవాడ నేషనల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో హయత్ నగర్లో కిలోమీటర్ల మేర వాహనాలు నలిచిపోయాయి. దీనికితోడు వర్షాలు, ఆ వర్షాలకు పోటెత్తిన మూసీ వెరసి వరద కారణంగా కూడా వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. అబ్దుల్లాపూర్ మెట్ మండలం గౌరెల్లి వద్ద వంతెనపై వరద ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గౌరెల్లి వంతెన వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాల్సిందిగా ప్రజలకు సూచించారు. ఉప్పల్ - వరంగల్ రూట్లోనూ వరద ప్రభావం ఉండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## గ్యారెంటీ కార్డు వర్సెస్ బాకీ కార్డు

మొదటి పేజీ తరువాయి

ఎత్తుగడలు ఉత్కంఠగా మారుతున్నాయి. తాము అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే రానున్న అన్ని ఎన్నికల్లో తమకు అండగా నిలుస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు గ్యారెంటీ పేరుతో మోసం చేసిందని ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ మేరకు తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బాకీ కార్డు అస్త్రాన్ని సంధించింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల్లో నెరవేర్చని వాటిని ప్రజలకు వివరించేలా 'కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను' రూపొందించింది. శనివారం ఈ బాకీ కార్డును తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆ పార్టీ నేతలతో కలిసి విడుదల చేశారు.

### ఒక్కొక్కరికి రూ. 55 వేల బాకీ:

రాష్ట్రంలో జూబ్లీహిల్స్ బైపోల్, స్థానిక సంస్థల ఎన్నికల వేళ ప్రతిపక్ష బీఆర్ఎస్ 'బాకీ కార్డు' రూపంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యం చేసుకోవడం చర్చనీయాంగా మారుతోంది. ఈ 22 నెలల కాంగ్రెస్ పాలనలో ఈ ప్రభుత్వం రాష్ట్ర మహిళలకు నెలకు రూ.2500 హామీ కింద ఒక్కొక్కరికి రూ. 55 వేలు బాకీ పడిందని, వృద్ధులకు పెన్షన్ నెలకు రూ. 4 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ. 88 వేలు, వికలాంగులకు పెన్షన్ రూ.6 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ. లక్ష 32 వేలు బాకీ పడిందని ఈ కార్డులో బీఆర్ఎస్ ఆరోపించింది. నిరుద్యోగులకు 2 లక్ష ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీ, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం బాకీ పడిందని తెలిపింది. అలాగే విద్యాభరోసా కార్డు కింద విద్యార్థులకు రూ. 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేసింది.




### గ్యారెంటీ కార్డు వర్సెస్ బాకీ కార్డు:

శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారెంటీలతో కూడిన గ్యారెంటీ కార్డును ప్రకటించింది. గృహ జ్యోతి, రైతు భరోసా, చేయుతా, ఇందిరమ్మ ఇండ్లూ, మహాలక్షమి, యువ వికాసం, పేరుతో ఆరు గ్యారెంటీల హామీని ప్రకటించింది. అయితే ఈ హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ ఎటాక్ చేస్తోంది. ఈ మేరకు ఈ ఆరుగ్యారెంటీలపై గురి పెడుతూ బాకీ కార్డును రిలీజ్ చేసిన బీఆర్ఎస్ వీటిని నేటి నుంచి రాష్ట్రంలోని ఇంటింటికి చేరవేరుస్తామని ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సైనికులమంతా రంగంలోకి దిగుతారని, రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు వార్డు స్థాయి నాయకులు పాల్గొంటారని శనివారం తెలంగాణ భవన్ లో జరిగిన బాకీ కార్డు రిలీజ్ కార్యక్రమంలో కేటీఆర్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ధోకా రాష్ట్ర ప్రజలకు మోకా ఇచ్చిందని రాబోయే జూబ్లీహిల్స్, లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజలకు అవకాశం దక్కిందని చెప్పడానికే ఈ బాకీ కార్డు విడుదల చేశామన్నారు.

## ఉద్యోగం కావాలంటే నైపుణ్యం తప్పనిసరి



మేడ్చల్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్ ): నేటి యుగంలో ఉద్యోగం కావాలంటే నైపుణ్యం తప్పనిసరి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మేడ్చల్ జిల్లా మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించారు. టాటా టెక్నాలజీస్ వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీలను వర్చువల్‌గా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 2034 నాటికి ఇక ట్రిలియన్ డాలర్ల ఎకానమీ. 2047కు మూడు మిలియన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరాలని ఆకాంక్షించారు. దేశంలో రెండున్న శాతంగా ఉన్న మనం 5 శాతం జీడీపీని దేశానికి అందజేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో 5 శాతం జీడీపీని 10 శాతానికి పెంచేందుకు తెలంగాణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం దావోస్ పర్యటనలో భాగంగా అక్కడ టాటా టెక్నాలజీస్ సంస్థతో చర్చలు జరిపామని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు ఉన్నా యువతలో నైపుణ్యం లేదని విషయం తమ దృష్టి వచ్చిందని అన్నారు. హైదరాబాద్ వచ్చాక చదువుతో పాటు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు ఆలోచన చేశామని అన్నారు. మంత్రివర్గ భేటీలో చర్చించి ఐటిఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటరలుగా మార్చామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రూపాయి ఖర్చు లేకుండా మొత్తం టాటా సంస్థనే భరించిందని అన్నారు. ట్రైనింగ్ సెంటర్లలో శిక్షణ పొందిన 90 శాతం మందికి ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. త్వరలో మరో 53 ఏటీసీలను పెడుతున్నాయని స్పష్టం చేశారు.

### ఉద్యోగాలు రాక వ్యసనాలు

నైపుణ్యం లేకుండా ఇంజినీరింగ్ పట్టా ఉన్నా ఏమాత్రం ఉపయోగం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ యువతను పట్టించుకోకుండా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. యువతలో నైపుణ్యం ఉంటే దేశాలన్నీ మన మందు మోకరిల్లుతాయని కామెంట్ చేశారు. తలరాతలు మారలంటే చదువు ఒక్కటే మార్గమని అదరికీ ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు.

### గంజాయి కేసులు పెరుగుతున్నాయి.

స్కిల్ లేకపోవడంతో యువతకు ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, గంజాయి కేసులు పెరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గంజాయ అలవాటు నుంచి అమ్మకందారులుగా మారుతున్నారని తెలిపారు. ఒకప్పుడు ఐటీఐలో చదివితే అప్రంటీస్‌గా తీసుకునే వారని అన్నారు. ఇక నుంచి యువతను ఆర్టీసీలో అప్రంటీస్‌లుగా తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. వచ్చే ఏడాది నుంచి ప్రతి ఏటీసీ విద్యార్థికి స్కాలర్‌షిప్ అందిస్తామని ట్రైనింగ్ తీసుకునే విద్యార్థికి ప్రతినెలా రూ.2 వేలు ఇస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై "విచారణ షెడ్యూల్ విడుదల"



మొదటి పేజీ తరువాయి

కాలె యాదయ్య, ఒంటిగంటకు మహిపాల్‌రెడ్డి, మధ్యాహ్నం 3 గంటలకు బండ్ల కృష్ణమోహన్ విచారణకు హాజరుకానున్నారు. అక్టోబర్ 1న మరోసారి విచారణ కొనసాగనుంది. కాగా, పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్‌లు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిశారు. మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒక్కో ఎమ్మెల్యే స్పీకర్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. స్పీకర్ ఇచ్చిన నోటీసులకు సమాధానమిచ్చేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్‌ను కోరినట్టు సమాచారం. అయితే, ఎమ్మెల్యేలకు ఇచ్చిన నోటీసులపై ఈ నెల 29వ తేదీ నుంచి స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రత్యక్ష విచారణకు శనివారం షెడ్యూల్ విడుదలైంది.


## రాష్ట్రంలో భారీగా ఐపీస్, ఐఏఎస్ ల బదిలీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో పాలనాపరమైన వ్యవహారాలు, శాంతిభద్రతలకు సంబంధించి తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆరుగురు ఐఏఎస్ అధికారులు, 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఇప్పటి వరకు ఆర్టీసీ ఎండీగా ఉన్న సజ్జనార్ నియమితులయ్యారు. అదేవిధంగా ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విజయ్ కుమార్, హెూంశాఖ సెక్రటరీగా సీవీ ఆనంద్, సెంటర్ ఫర్ గుడ్‌గవర్నెన్స్ డీజీగా రవిగుప్తా, ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శిగా సురేంద్ర మోహన్, జీఏడీ పొలిటికల్ సెక్రటరీగా రిజ్వీకి బాధ్యతలు కట్టబెట్టారు. ఇక రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా హరిత, స్పెషల్ సెక్రటరీగా సందీప్ కుమార్ ఝా, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా శిఖా గోయల్, ఏసీబీ డీజీగా చారుసిన్హాకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. అదేవిధంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతి లక్రాకు అడిషనల్ చార్జ్ కట్టబెట్టారు. మల్టీజోన్-2 ఐజీగా డీఎస్ చౌహాన్, గ్రేహౌండ్స్ ఏడీజీగా అనిల్ కుమార్, పౌర సరఫరాల శాఖ కమిషనర్‌గా స్టీఫెన్ రవీంద్ర, ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్‌లను నియమించారు. హైదరాబాద్ క్రైమ్ అడిషనల్ సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ అడిషనల్ శాంతిభద్రతలను సీపీగా తసఫీర్ ఇక్బాల్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, సిద్దిపేట సీపీగా విజయ్ కుమార్, నారాయణ పేట్ ఎస్పీగా వినీత్ బదిలీ అయ్యారు. ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, రాజేంద్ర నగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, మాదాపూర్ డీసీసీగా రీతిరాజ్, ఎస్బీ నగర్ డీసీపీగా అనురాధ ట్రాన్స్‌ఫర్ అయ్యారు.

## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా హైదరాబాద్ మహానగరం తడిసిముద్దైంది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మరోవైపు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలశయాల నుంచి వరద నీరు విడుదల చేయడవంతో మూసీ ఉగ్రరూపం దాల్చింది. ఈ పరిణామంతో పరిసర ప్రాంతాల్లోని ఇళ్లలోకి భారీగా వదర నీరు వచ్చి చేరింది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిమానులకు, తెలంగాణ జనసేన పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులకు కీలక పిలుపునిచ్చారు. హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని సూచించారు. వరద బాధితులకు మనోధైర్యం కల్పించి వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. తెలంగాణలో భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడుతున్నాయని, మూసీ వరదతో ఎంజీబీఎస్ పరిసరాలు నీట మునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు.

## పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారు



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారులోని ఎంజీ బస్ స్టాండ్ వద్ద మూసీనది ఉధృతంగా ప్రవహిస్తోన్న విషయం తెలిసిందే. మూసీలో నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి భారీగా వరద చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. తాజాగా ఈ పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. శనివారం తెలంగాణ భవన్ వేదికగా కేటీఆర్ మాట్లాడారు. పథకం ప్రకారమే సీఎం రేవంత్ రెడ్డి ఎంజీ బస్ స్టాండ్‌ను ముంచారని హాట్ కామెంట్స్ చేశారు. మూసీ ప్రాజెక్టు కోసం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వరద హెచ్చరికలు ఉన్నా ఉద్దేశపూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వద్దల్లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేందుకే ఒకేసారి 15 గేట్లు ఎత్తారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎంజీబీఎస్ ఎందుకు మునిగింది అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు ముంచాలనే కుట్రతోనే ఇదంతా చేశారని అన్నారు. మూసీ ప్రాజెక్టు వద్దన్నందుకే ఈ కుట్రకు తెరలేపారని హాట్ కామెంట్స్ చేశారు. మరోవైపు ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు.

# అంగన్వాడి ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

విడతల వారీగా సంక్షేమ ఫలాల అందజేత

బతుకమ్మ అంటేనే మహిళల పండుగ

పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు

రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది

వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి

రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



ములుగు జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని అంగన్వాడి, ఆశా వర్కర్ల సమస్యలను విడతలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో గొప్పదని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు అదనపు కలెక్టర్ సి.హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి మంత్రి ఏకరూప దుస్తులను (యూనిఫామ్) పంపిణీ చేశారు. అంతకు ముందు గిరిజన భవన్ లో ములుగు, మల్లంపల్లి మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలను మూసివేసే అవకాశం ఉందని ప్రచారంలో నిజం లేదని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అదనంగా పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. నూతన పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టడానికి సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని, అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అంగన్వాడి సిబ్బంది తమ స్వంత పిల్లలు లాగానే చూసుకోవాలని, ఏకరూప దుస్తులు అందని సిబ్బందికి త్వరలో అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల సభ్యులు విజయవంతంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. సోలార్ ప్లాంట్లు, ఆటోలు, వాహనాలు, బస్సుల కొనుగోలు కోసం బడ్డీలేని రుణాలను అందజేస్తు న్నామని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ప్రతి మహిళా సంఘంలో చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం అంటే భరోసా అని, తోటి సభ్యులు కష్టసుఖాల్లో తోడుంటారని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగాయని అన్నారు. ములుగు నియోజకవర్గంలో రేషన్ ఇప్పటికే అర్హులను గుర్తించి పదివేల కు పైగా రేషన్ కార్డులను పంపిణీ చేశామని, నూతన కార్డులను పంపిణీ చేయడమే కాకుండా వారికి సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్రంలోని పేదలందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటు అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని సీతక్క కోరారు. అనంతరం డి ఎల్ ఆర్ గార్డెన్ లో మహిళలు, గెజిటెడ్ సంఘం ఏర్పాటు చేసిన బతుకమ్మ లతో మహిళల తో కలసి మంత్రి బతుకమ్మ ఆడినారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూఓ తుల రవి, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేనీ, ప్రజా ప్రతినిధులు, సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి, ఎంపిపి స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ



ములుగు జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి అదనపు జిల్లా ఎన్నికల అధికారి ఎం. సంపత్ రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., అన్ రిజర్వడ్ కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 10 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 03 ఎస్. టి., 02 ఎస్. సి., 04 బి. సి., 01 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 05 స్థానాలు మహిళలకు లాటరీ పద్ధతిన కేటాయించడం జరిగింది. జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 09 స్థానాలకు గాను 04 ఎస్. టి., 01 ఎస్. సి., 03 బి. సి., 01సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 03 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ, జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, హార్టికల్చర్ అధికారి మరియన్న, జిల్లా అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంఘం నాయకులు, వి.వెంకన్న, సిహెచ్ , వెంకటేశ్వర్లు, పి.రమేష్, పి.అశోక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ కుంటలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

తాసిల్దార్ కి బీఎస్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత




శాయంపేట, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మాందరిపేట గ్రామ శివారులోని పెద్దమ్మ కుంటలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక తాసిల్దార్ కి బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ మాందరిపేట పేట జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న పెద్దమ్మకుంటకు ఆనుకుని ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని, రాబోయే రోజుల్లో పెద్దమ్మ కుంట కనుమరుగు అవుతుందన్నారు. అక్రమంగా అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంటలను ఆక్రమించి వాల్టా చట్టానికి తూర్పు పొడుస్తున్నారని అన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ నిర్మల చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# కలెక్టరేట్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): కలెక్టరేట్ ఆవరణంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, తదితరులతో పాటు యావత్ జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, టి జి ఓ, టి ఎన్ జి ఓ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 7.00 గంటల వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని

నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధుల కు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మున్సిపాలిటీలు మరియు టీజీవోస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మహిళలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి బతుకమ్మలకు పూజ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని, వివిధ రకాల పూలతో సాంప్రదాయబద్ధంగా, సందేశాత్మకంగా బతుకమ్మలను తయారుచేసిన మహిళా ఉద్యోగులు అభినందనీయులని ప్రశంసించారు. అలాగే ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'జల్ సంచయ్ జన భాగీదారీ' కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 25 లక్షల రూపాయల నగదు బహుమానం అందుకోవడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కారణమైన మహిళా సంఘాలు, సమాఖ్యలు, అన్ని శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మహిళా సమాఖ్యల ప్రోత్సాహంతో పెద్దఎత్తున చేపట్టిన ఇంకుడు గుంటల నిర్మాణం వంటి చర్యల వల్లే ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చిన నగదు పురస్కారాన్ని ప్రతి శాఖ వారీగా వారి అవసరాలకు అనుగుణంగా, అభివృద్ధికి వినియోగించనున్నట్లు వెల్లడించారు. సమిష్టి కృషి ద్వారా సాధించిన ఈ విజయం జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ఇలాగే అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని జాతీయ స్థాయి పురస్కారాలు సాధించగలమని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గీతాలు, మహిళల సాంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకోగా, బతుకమ్మ పాటలతో కలెక్టర్ కార్యాలయం మార్మోగింది. ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిసిఒ రుక్మిణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, మహిళా సంఘాల సభ్యులు, మహిళా ఉద్యోగులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందాల నెలవు మన పర్యాటకం

**ఆర్ డీ వో రాథోడ్ రమేష్**

**అలరించిన సాంస్కృతిక ఉత్సవాలు**

**పాఠశాల విద్యార్థులకు ప్యాకేజీ టూర్**

**హరిత కాకతీయలో ఘనంగా పర్యాటక ఉత్సవాలు**




హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): చరిత్రను, మన సంస్కృతి తెలిపే గొప్ప పర్యాటక ప్రాంతాలు ఉన్న ప్రదేశం మన ఓరుగల్లు అని రాథోడ్ రమేష్ అన్నారు. సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని శనివారం నాడు హరిత కాకతీయలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. జిల్లా పర్యాటక శాఖ అధికారి యం శివాజి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాథోడ్ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా పర్యాటక రంగం అభివృద్ధికి సూచికగా ఎదుగుతున్నది అని అన్నారు. రామప్ప, లక్నవరం, మేడారం, వెయ్యి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, మేడారం లాంటి చాలా పర్యాటక ప్రాంతాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి అని అన్నారు. అనంతరం జిల్లా పర్యాటక శాఖ అధికారి యం శివాజి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక పర్యాటక ప్రాజెక్టులు చేపట్టినట్లు తెలిపారు. టూరిజం పోటెన్షియల్ ఉన్న ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. పర్యాటక రంగం పై అవగాహన కల్పించడంలో భాగంగా హనుమకొండ జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన , చిత్రలేఖనం పోటీలు నిర్వహించి నట్లు తెలిపారు. పర్యాటక ఆకర్షణలు పెంచడానికి, దేశ విదేశీ పర్యాటకులను వరంగల్ రప్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేసవిలో మిస్ వరల్డ్ పోటీలో పాల్గొన్న సుందరీమణులు నగరానికి తీసుకు రావడం వల్ల మన కీర్తి విశ్వవ్యాప్తం అయింది అని అన్నారు.అనంతరం 60 మంది విజేతలు అయిన విద్యార్థులకు రాథోడ్ రమేష్, శివాజీ సంయుక్తంగా ప్రశంసా పత్రాలను అందించారు.

**ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు**

పర్యాటక ఉత్సవాల్లో భాగంగా తాడూరి రేణుక శిష్య బృందం నిర్వహించిన నృత్యాలు అలరించాయి. పర్యాటక ప్రాంతాలను తెలిపే గీతంతో పాటుగా బతుకమ్మ ప్రత్యేక గీతానికి కళాబృందం చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రముఖ సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారులు హరిత కాకతీయ మేనేజర్ శ్రీధర్, డీఆర్డీఏ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ట్రెజరీ ఆఫీసర్ శ్రీనివాస్, కుమారస్వామి, ధనరాజ్, కుసుమ సూర్య కిరణ్, కే . లోకేశ్వర్, డీ. చిరంజీవి, శరత్, సతీష్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాకేజీ టూర్**

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి సహకారంతో వ్యాసరచన పోటీలు నిర్వహించి, అందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక ప్యాకేజీ టూర్ ను నిర్వహించారు. విద్యార్థుల కోసం వెయ్యి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్ ప్రాంతాలను చూపించి, గైడ్ సహకారంతో ఆయా ప్రాంత చరిత్రను వివరించారు.

# ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): యువతకు నైపుణ్యంతో పాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.

శనివారం జిల్లా కేంద్రంలో 43 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏటీసీ కేంద్రాన్ని హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. యువత ఉపాధి అవకాశాలు కల్పనకు ఆధునిక సాంకేతికత కూడిన పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు. ఏటిసి కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు పరిశ్రమలతో పాటు ప్రయివేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఏటిసి కేంద్రానికి 43 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏటిసి కేంద్రంలో 6 ట్రేడుల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించి తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రయోజకులై తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఏటీసీ కేంద్రాల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇన్నోవేషన్ పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఏటీసీ కేంద్రంలో ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో భూపాలపల్లి, కాటారంలో ఐటిసి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎటిసి కేంద్రాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీసీ ప్రిన్సిపాల్ జాప్లునాయక్, కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ రాజేంద్రప్రసాద్, టిజిఐఐసి జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి, ఉపాధి కల్పన అధికారి శ్యామల, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి ఆధ్వర్యంలో సంచార చేపల విక్రయ వాహనం

**ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి**



గీసుగోండ, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా గీసుగోండ మండలం కొనయమాకుల రైతు వేదిక వద్ద సంగెం మండలానికి ఇందిరా మహిళా శక్తి ద్వారా మంజూరైన సంచార చేపల విక్రయ వాహనాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.మహిళా ఆర్థిక స్వావలంబన కలిగించే ఈ విధమైన కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. చేపల విక్రయ వాహనం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగించుకుని మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల అభివృద్ధి కోసం మరిన్ని సహాయక కార్యక్రమాలు చేపడతామన్నారు

# జెడ్పిటిసి, ఎంపిపి స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు







వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డిలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 11 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 11 స్థానాలకు గాను 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



మామునూరు, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ గారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ బాపూజీ 1915 సెప్టెంబర్ 27నా కొమరం భీం జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించారు. నిరంకుశ నిజాంకి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన నాయకులలో ప్రముఖుడు. స్వతంత్ర ఉద్యమంలో మరియు నిరంకుశ నిజాం కి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. 1969 లో జరిగిన తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవిని కూడా తృణప్రాయం గా వదిలేసిన నిబద్ధత కలిగిన వ్యక్తి.1969 మరియు 2009-2012 తెలంగాణ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న నికార్సైన తెలంగాణ వాది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దేశమంతటా ప్రజలు ఆనందోత్సవాలలో పాల్గొంటున్ననూ, తెలంగాణ ప్రజలు నిజాం నిత్య అకృత్యాలకు లోనై ఉండటాన్ని చూసి విమోచనోద్యమంలో పోరాడినారు. 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్లో తెలంగాణ కోసం దీక్ష చేశారు. బాపూజీ 97 సంవత్సరాల వయస్సులో 2012, సెప్టెంబరు 21న హైదరాబాదులో మరణించాడు. ఆయన అంత్యక్రియలు సెప్టెంబరు 22న జలదృశ్యంలో జరిగాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ శ్రీనివాస రావు, వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విజయ్, రాజ్ కుమార్, కృష్ణ మరియు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్స్, బెటాలియన్ సిబ్బంది, మినిస్ట్రియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్, ఎంపీటీసీ, వార్డులకు రిజర్వేషన్లు ఖరారు



హనుమకొండ, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరిధిలోని గ్రామ పంచాయతీల వారిగా సర్పంచ్, ఎంపీటీసీ, వార్డులకు రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారులు ఖరారు చేశారు. జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో 12 మండలాలకు సంబంధించి 210 సర్పంచ్, 129 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి రిజర్వేషన్లు ప్రకటించి, ఇందులో మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, ఆయా మండలాల ఎంపీడీవోల సమక్షంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ ఖరారు చేశారు. అదేవిధంగా జిల్లాలో మొత్తం 1986 వార్డు స్థానాల రిజర్వేషన్లను ఎంపీడీవోలు తీశారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు


**అధికారులతో కలిసి బతుకమ్మ ఆడిన జిల్లా కలెక్టర్**




జనగామ జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో వివిధ శాఖల మహిళా అధికారులు సిబ్బందితో కలిసి కలెక్టర్ పింకేష్ కుమార్ బతుకమ్మ ఆడారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, కూర్చి గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. అదనపు పీడీ లు చంద్రశేఖర్, నూరుద్దీన్, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపుపై చట్ట ప్రకారమే ముందుకెళ్లాలి

ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): బీసీ రిజర్వేషన్ల పెంపుపై చట్ట ప్రకారమే ప్రభుత్వం ముందుకెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఇవ్వడం సరికాదని వ్యాఖ్యానించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం అంటూ రెడ్డి జాగృతి మాధవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ అభినందన్, జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపున సీనియర్ లాయర్లు చిక్కుడు ప్రభాకర్, మయూర్ రెడ్డి వాదనలు వినిపించగా ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి ఆన్ లైన్‌లో వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఇవ్వడం సరికాదని, అవసరమైతే స్థానిక ఎన్నికలు వాయిదా వేసుకోండి అని వ్యాఖ్యానించింది. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ ఆధారంగా విచారిస్తామని స్పష్టం చేసింది. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం తరఫు నిర్ణయం చెప్పాలని ఏజీని ఆదేశించిస్తూ తదుపరి విచారణ అక్టోబర్ 8కి వాయిదా వేసింది.

## శిల్పకళా వేదికలో ఘనంగా కాంక్లేవ్

**సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరు**

**రాష్ట్రంలో 30 ప్రాజెక్టులకు ఎంవోయూలు**

**19,520 ఉద్యోగ అవకాశాలు**



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో తెలంగాణ టూరిజం కాంక్లేవ్ - 2025 కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. అయితే టూరిజం కాంక్లేవ్-2025 కార్యక్రమంలో తెలంగాణకు రూ.15 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో రూ.15,279 వేల కోట్ల పెట్టుబడులకు పలు సంస్థలు ఎంవోయూలు చేశాయి. మొత్తం 30 ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందాలు జరిగాయి. వీటిలో పీపీపీ విధానంలో 14 ప్రాజెక్టులు (రూ.7,081 కోట్లు), 16 ప్రైవేటు రంగ ప్రాజెక్టులు (రూ. 8,198 కోట్లు) వచ్చాయి. ఈ పెట్టుబడులతో తెలంగాణలో 19,520 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంది. అనంతగిరిలో లగ్జరీ వెల్నెస్ రిట్రీట్, వికారాబాద్‌లో తాజ్ సఫారీ, విన్యార్డ్ రిసార్ట్, 3 అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లకు ఒప్పందం జరిగింది. మొదటిసారిగా హైదరాబాద్‌కు ఇంటర్ కాంటినెంటల్, సెయింట్ రీజిస్, ఒబెరాయ్ హోటల్స్ రానున్నాయి. ఫిలిం, టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్స్ అభివృద్ధితో తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీర్చిదిద్దనుంది.

## తెలంగాణ పోలీసు శాఖ ప్రతిష్ఠను పెంచుతా

**నేరాలు, డ్రగ్స్ మాఫియాను పూర్తిగా నిర్మూలించాల్సిందే**

**కొత్త డీజీపీగా ఎన్నికైన బత్తుల శివధర్ రెడ్డి ప్రకటన**



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పోలీసు శాఖ ప్రతిష్టను పెంచుతానని రాష్ట్రానికి కొత్త డీజీపీగా ఎన్నికైన బత్తుల శివధర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సైబర్ నేరాలు, డ్రగ్స్ మాఫియాను పూర్తిగా నిర్మూలించాల్సిందేనని అన్నారు. ప్రజలకు పోలీసింగ్‌పై నమ్మకాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తానని పోలీసు వృత్తి అంటే తనకెంతో ఇష్టమని అన్నారు. న్యాయవాద వృత్తిని వదిలి పట్టుదలతో సివిల్స్‌కు ప్రిపేర్ అయి ఐపీఎస్ సాధించానని తెలిపారు. మవోయిస్టుల వ్యవస్థ దాదాపు అంతమైనట్లేనని అన్నారు. గతంలో వివిధ జిల్లాల ఎస్పీగా, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన అనుభవంతో తెలంగాణ తనకు పూర్తి పట్టు ఉందని డీజీపీ బత్తుల శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## విక్షిత్ భారత్, మాజీ సైనికుల సంక్షేమంపై జాతీయ కాన్క్లేవ్

మొదటి పేజీ తరువాయి

దృష్టి సారిస్తుంది. భారతదేశంలోని మాజీ సైనికుల శ్రేయస్సు మరియు పునరేకీకరణ కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రయత్నాలను బలోపేతం చేయడం లక్ష్యంగా DESW కార్యదర్శి డాక్టర్ నితెన్ చంద్ర మరియు ముఖ్య భాగస్వాములు ఈ కార్యక్రమానికి హాజరవుతారు. దేశవ్యాప్తంగా ఉన్న రాజ్య సైనిక్ బోర్డులు మరియు జిల్లా సైనిక్ బోర్డుల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

# తమిళనాడులో ఘోరం

**టీవీకే అధినేత**

**విజయ్ ర్యాలీలో తొక్కిసలాట**

**31మంది మృతి..**

**పలువురికి తీవ్ర గాయాలు**

**మృతుల్లో ఆరుగురు**

**చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు**

**క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు**

**ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..**

**సహాయక చర్యలకు ఆదేశం**

**ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి**



**చెన్నై:** తమిళనాడులో గోరం జరిగింది. టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 31 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కరూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్టు స్థానిక ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు విజయ్ చేరుకోవడంతో ఆయనను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్టు- తెలుస్తోంది. రాత్రి 7:45 గంటలకు ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు- చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీంతో కొంత గందరగోళం, తొక్కిసలాట జరిగిందని తెలుస్తోంది. దీంతో విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. వేదిక పైనుంచి తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో పాల్గొనేందుకు కరూర్‌కు మధ్యాహ్నం రావాలల్సి ఉంది. ఆలస్యంగా రావడంతో ఉదయం నుంచి వేచిచూస్తున్నజనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట చోటు-చేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 31 మంది మృతి చెందినట్టు- సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పదివేల మందితో ర్యాలీకోసం టివికె అనుమతి తీసుకుంది. అయితే కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు. జనం భారీగా తరలిరావడంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయింది. ఈ క్రమంలో తోణ సాయం అందక పలువురు మరణించారు. తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇదిలావుటే పరిస్థితిని సమీక్షించేందుకు నేడు కరూర్‌కు సిఎం స్టాలిన్ రానున్నారు.

# ఐక్యరాజ్య సమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు

**సింధూ జలాల కట్టడి**

**అంతర్జాతీయ ఉల్లంఘనగా వెల్లడి**

**గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి**




**న్యూఢిల్లీ :** ఐక్యరాజ్యసమితి వేదికగా దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంగిస్తూ.. ఈ ఏడాది ప్రారంభంలో భారత్ నుంచి ప్రేరేపిత దాడిని ఎదుర్కొన్నామంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపి వేయడంపై ప్రస్తావించారు. తమ సైన్యం అద్భుతమైన నైపుణ్యం, ధైర్యం, చతురతతో భారత్ దాడిని తిప్పికొట్టాయంటూ చెప్పుకొచ్చారు. భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపివేయడాన్ని యుద్ధ చర్యగా అభివర్ణించారు. ఆయన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతోందని పేర్కొంది. పాక్ ప్రధాని వ్యాఖ్యలపై భారత దౌత్యవేత్త పేటల్ గ్లహోత్ స్పందిస్తూ.. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెప్పడానికి సిగ్గుపడదు. అయితే, ఏ స్థాయిలోనూ వాస్తవాలను వారి అబద్ధాలు దాచలేవు. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో మునిగిపోయింది. ఉగ్రవాదంపై యుద్ధంలో భాగస్వామిగా నటిస్తూనే.. ఒక దశాబ్దం పాటూ ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించింది' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ ప్రాయోజిత ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ జమ్ము కశ్మీర్‌లో ఊచకోతకు పాల్పడింది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 10న యుద్ధం ముగించాలంటూ పాక్ సైన్యమే భారత్‌ను వేడుకుంది. కానీ వాళ్లు (పాక్‌ను ఉద్దేశిస్తూ) మేము యుద్ధంలో గెలిచాము అంటూ, శాంతిని నెలకొల్పామంటూ చెప్పుకుంటు-న్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన రన్‌వేలు, హ్యాంగర్లను పాక్ విజయంగా భావిస్తే.. దాయాది దేశం దాన్ని ఆస్వాదించొచ్చు. భారత్‌లోని అమాయక పౌరులపై జరిగిన దాడికి పాక్ బాధ్యత వహించాలి. పాక్ నిజంగా శాంతిని కోరుకుంటే.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ఆపి భారత్ కోరుకున్న ఉగ్రవాదులను అప్పగించాలి. అణు బెదిరింపులతో ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని భారత్ ఎప్పటికీ సహించదు. అలాంటి వాటికి తలొగ్గదు' అని పేటల్ గ్లహోత్ స్పష్టం చేశారు. అంతకుముందు ఐరాసలో పాక్ ప్రధాని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేందుకు ట్రంప్ సాహసోపేత చొరవ ప్రశంసనీయమన్నారు. ట్రంప్ చర్యలు, నిర్ణయాలతో దక్షిణాసియాలో పెద్ద ముప్పు తప్పిందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు వివాదాల ముగింపునకు ట్రంప్ నిజాయితీగా కృషి చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఆయన ప్రపంచంలో శాంతి ఉండాలని కోరుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు. ఆయన జోక్యం చేసుకోకపోయి ఉంటే భారత్-పాక్‌ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరిగేదంటూ చెప్పుకొచ్చారు. దక్షిణాసియాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేసిన విశేష కృషికి గాను పాక్.. ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసినట్లు- పాక్ ప్రధాని చెప్పారు. అనంతరం సింధు జలాలు, కశ్మీర్ అంశంపై షరీఫ్ మాట్లాడుతూ.. సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా రద్దు చేసిందని వ్యాఖ్యానించారు. 'సింధు నది జలాల విషయంలో భారత్ తీసుకున్న చర్యలు అంతర్జాతీయ చట్టాల్ని ఉల్లంఘిస్తున్నాయి. ఇది యుద్ధ చర్యతో సమానం. కశ్మీర్ సహా అన్ని వివాదాస్పద అంశాలపై భారత్‌తో సమగ్ర చర్చలకు సిద్ధంగా ఉన్నాం. ఉగ్రవాదాన్ని పాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది' అని తెలిపారు. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్‌తో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# వంటింట్లో నూనెల మంట

**పెరిగిన వంటనూనెల ధరలు**

**అంతగా కనిపించని జిఎస్టీ ప్రభావం**



**న్యూఢిల్లీ :** పండుగ సీజన్‌లో వంటనూనెలు మంటపెడుతున్నాయి. వంట చేసుకోవాలంటేనే ఆలోచించాల్సి వస్తోంది. జిఎస్టీ తగ్గి ధరలు దిగివస్తాయనుకుంటున్న వేళ వంటనూనెలు మంటపుట్టిస్తున్నాయి. దసరా, దీపావళి వంటి కీలక పండుగల సమయంలో వంట నూనెల ధరలుభారీగా పెరగడం ఆందోళనకు గురి చేసింది. లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 172 రూపాయలకు చేరింది. జిఎసటీ రేట్లు తగ్గించిన సమయంలో దిగిరావాల్సిన నూనెలు మండుతున్నాయి. ఈ మధ్య కాలంలో 142 వరకు ఉన్న సన్‌ఫ్లవర్ ధర ఏకంగా 30 రూపాయలు పెరిగింది. ఇలా ఒక్కటేమిటి..అన్ని నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. వీటికి తోడు నిత్యం వాడే నూనె ధరలు పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ నెల రోజుల్లో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామాయిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి. నెల రోజుల్లో, ఆవనూనె ధర ఇటు రిటైల్ మార్కెట్‌లో అటు ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్స్‌లో 26 శాతం పెరిగింది. నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో లీటరు ఆవనూనె రూ.139 కి లభించగా, ఇప్పుడు దీని ధర లీటరుకు రూ.230 కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వంటనూనెగా ఉపయోగిస్తారు. ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదల నిజమేనని చెబుతున్నాయి. దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనివల్లే వంటనూనెల దిగుమతులు ఖరీదయ్యాయి. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్నిపెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ నుంచి సోయా వరకు అన్ని రకాల వంటనూనెల ఖరీదయ్యాయి. దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దిగుమతి సుంకాన్ని పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, రేట్ల పెంపు ప్రభావం నేరుగా సామాన్య జనంపై పడింది. నూనెలను ఎక్కువగా వినియోగించే పండుగ సీజన్‌లో, సరైన టైమ్ చూసి సర్కారు దెబ్బకొట్టింది.



## ఫ్యాటీ లివర్ ఉన్నవారిలో కనిపించే లక్షణాలు ఏమిటి..?

### ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి..?

ప్రస్తుతం చాలా మందికి ఉరుకుల పరుగుల బిజీ జీవితంలా మారింది. దీని వల్ల దాదాపుగా అందరికీ అనేక వ్యాధులు వస్తున్నాయి. వాటిల్లో ఫ్యాటీ లివర్ కూడా ఒకటి. ఫ్యాటీ లివర్‌ను వైద్య పరిభాషలో హెపాటిక్ స్టియాటోసిస్ అంటారు. లివర్‌లో అధికంగా ద్రవాలు చేరడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. దీన్నే సైలెంట్ డిసీజ్ అని కూడా అంటారు. ఫ్యాటీ లివర్ ఆరంభంలో ఉన్నప్పుడు ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో పలు లక్షణాలు కనిపిస్తాయి. ఫ్యాటీ లివర్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే లివర్ డ్యామేజ్ అయి ప్రాణాంతకంగా మారే అవకాశాలు ఉంటాయి. ఫ్యాటీ లివర్ ఉన్నవారిలో తీవ్రమైన నీరసం కనిపిస్తుంది. ఆహారం తీసుకుంటున్నా, తగినంత నిద్ర కూడా ఉన్నా కూడా తీవ్రంగా నీరసం వస్తుంది. చిన్న పనిచేసినా అలసిపోతారు. శరీరంలో అధికంగా టాక్సిన్లు చేరడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. దీంతో ఫ్యాటీ లివర్ వస్తుంది.

**లక్షణాలు..**

ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారిలో పొట్టలో లేదా ఆ భాగంలో అసౌకర్యంగా అనిపిస్తుంది. కొందరికి నొప్పి కూడా ఉంటుంది. ఛాతి ఎముకల కింది భాగంలో నొప్పిగా కూడా ఉంటుంది. ముఖ్యంగా కుడి వైపు లివర్ ఉన్న చోట ఇది ఎక్కువగా వస్తుంది. లివర్ వాపులకు గురైతే ఇలా నొప్పి వస్తుంది. దీన్ని కూడా ఫ్యాటీ లివర్ వచ్చిందనడానికి సంకేతంగా చెప్పవచ్చు. ఈ వ్యాధి ఉన్నవారు అసాధారణ రీతిలో బరువు పెరుగుతారు. ముఖ్యంగా పొట్ట భారీగా పెరుగుతుంది. ఇన్సులిన్ నిరోధకత అధికంగా పెరగడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇది ఫ్యాటీ లివర్‌కు దారి తీస్తుంది. కనుక ఈ లక్షణం కనిపించినా కూడా నిర్లక్ష్యం చేయకూడదు. ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే వికారంగా అనిపిస్తుంది. వాంతికి వచ్చినట్లు ఉంటుంది. ఆకలి తగ్గుతుంది. ఆహారం అసలు తినాలనిపించదు.

**ఇలా కూడా అవుతుంది..**

ఫ్యాటీ లివర్ ఉండే ఇన్సులిన్ నిరోధకత కారణంగా చర్మం ముడతలు పడిన చోట నలుపు రంగులోకి మారుతుంది. మెడ భాగంలో, చంకల్లో నలుపు దనం ఎక్కువగా కనిపిస్తుంది. జుట్టు పలుచగా మారుతుంది. మొటిమలు ఎక్కువగా వస్తుంటాయి. ఇవన్నీ ఫ్యాటీ లివర్ ఉందని చెప్పేందుకు లక్షణాలుగా భావించవచ్చు. ఫ్యాటీ లివర్ ఉంటే కొందరికి పచ్చ కామెర్లు అవుతాయి. అందువల్ల పచ్చ కామెర్లు అయిన వారు ఫ్యాటీ లివర్ వచ్చిందేమో కూడా చెక్ చేయించుకోవాల్సి ఉంటుంది. అలాగే పాదాలు, పొట్ట భాగంలో వాపులు రావడం, ఏకాగ్రత లోపించడం, ఏ విషయంపై కూడా ధ్యాస పెట్టలేకపోవడం, చర్మం కింది భాగంలో సాలెగూడులా రక్త నాళాలు మారి బయటకు కనిపించడం వంటివన్నీ ఈ సమస్యకు సంకేతాలుగా చెప్పవచ్చు.

**తీసుకోవాల్సిన ఆహారాలు..**

ఫ్యాటీ లివర్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. మద్యం అతిగా సేవించడం, కొవ్వు ఉండే ఆహారాలను అధికంగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం, స్థూలకాయం, డయాబెటిస్ ఉండడం, కొలెస్ట్రాల్ అధికంగా ఉండడం వంటివన్నీ ఫ్యాటీ లివర్‌కు దారి తీస్తాయి. ఫ్యాటీ లివర్ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు క్రమం తప్పకుండా మందులను వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో ఈ వ్యాధి నుంచి త్వరగా కోలుకునేందుకు అవకాశాలు ఉంటాయి. ఈ వ్యాధి ఉన్నవారు తాజా పండ్లు, కూరగాయలను అధికంగా తినాలి. ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. బెర్రీ పండ్లు, బీట్ రూట్ ఎంతో మేలు చేస్తాయి. ఓట్స్, బ్రౌన్ రైస్, కినోవా, ఆలివ్ ఆయిల్, అవకాడో, వాల్ నట్స్, బాదంపప్పు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చేపలు, అవిసె గింజలు, టోఫు, పప్పు దినుసులు, శనగలు, కాఫీ, వెల్లుల్లి, గ్రీన్ టీ, పసుపు వంటివన్నీ లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఫ్యాటీ లివర్ నుంచి త్వరగా బయట పడేలా చేస్తాయి. కనుక ఈ ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను తాగుతున్నారా..?

## అయితే ఈ విషయాలను తప్పనిసరిగా తెలుసుకోవాల్సిందే..!

పూర్వం ఒకప్పుడు మన పెద్దలు, పూర్వీకులు ఆయుర్వేద ప్రకారం అనేక ఆహారపు అలవాట్లను పాటించే వారు. అందుకనే అప్పట్లో వారు ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు. వృద్ధాప్యం వచ్చినా కూడా దృఢంగా ఉండేవారు. కంటి చూపు మెరుగ్గా ఉండేది. ఎముకలు బలంగా ఉండేవి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటివి కూడా సాధారణంగా వచ్చేవి కావు. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. గుండె పోటు వస్తోంది. డయాబెటిస్ సమస్య ఇబ్బందులకు గురి చేస్తోంది. ముఖ్యంగా రోగ నిరోధక శక్తి అసలు ఉండడం లేదు. కనుక చిన్న అనారోగ్య సమస్య వచ్చినా తట్టుకోలేకపోతున్నారు. హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సి వస్తోంది. అయితే శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు గాను ఆయుర్వేద సూచించిన ఆహారపు అలవాట్లను పాటించాల్సి ఉంటుంది. వాటిల్లో ఒకటి.. రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను తాగడం. ఇలా చేయడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది.



**రోగ నిరోధక వ్యవస్థకు..**

రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను తాగితే అనేక లాభాలు కలుగుతాయి. ఒకప్పుడు మన పూర్వీకులు, పెద్దలు ఈ నీళ్లనే ఎక్కువగా తాగేవారు. కనుకనే వారు చాలా ఆరోగ్యంగా ఉండేవారు. రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను తామ్ర జలం అని పిలుస్తారు. తామ్రము అంటే రాగి అని అర్థం. కనుక రాగి పాత్రలోని నీళ్లను తామ్ర జలం అని పిలుస్తారు. ఇక ఈ నీళ్లను తాగితే అనేక లాభాలు కలుగుతాయి. రాగి పాత్రలోని నీళ్లను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో అజీర్తి ఉండదు. జీర్ణ వ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రాగిలో శక్తివంతమైన యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ నీళ్లను సేవిస్తుంటే మన శరీరంలో ఉండే సూక్ష్మ క్రిములు నశిస్తాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది.

**బరువు తగ్గేందుకు..**

అధిక బరువు తగ్గాలనుకునే వారికి రాగి నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. రాగి నీళ్లలో ఉండే ఎంజైమ్‌ల కారణంగా శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. రాగి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. శరీర కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. శరీరంలో మెలనిన్ ఉత్పత్తి అయ్యేలా చూస్తుంది. దీంతో చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. అలాగే మెలనిన్ వల్ల శిరోజాలు తెల్లబడడం తగ్గుతుంది. జుట్టు నల్లగా మారుతుంది. ఒత్తుగా, దృఢంగా పెరుగుతుంది. వయస్సు మీద పడినప్పటికీ జుట్టు తెల్లబడదు. దీని వల్ల కూడా యవ్వనంగా కనిపిస్తారు. రాగి నీళ్లను తాగుతుంటే మెదడు ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

రాగి వల్ల మనం తినే ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సులభంగా శోషించుకుంటుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రాగిలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇక రాగి పాత్రలో నీళ్లను 12 గంటలకు మించి నిల్వ ఉంచకూడదు. లేదంటే అందులో టాక్సిన్లు చేరే ప్రమాదం ఉంటుంది. రాగి పాత్రలు లేదా బాటిల్స్ లో సులభంగా ఆకుపచ్చని పాకురు లాంటి పదార్థం ఏర్పడుతుంది. కనుక పాత్రలను తరచూ శుభ్రం చేయాలి. అందుకు గాను నిమ్మరసం, వెనిగర్, బేకింగ్ సోడా వంటివి ఉపయోగించాలి. 100 శాతం స్వచ్ఛమైన రాగితో తయారు చేసిన పాత్రలనే ఉపయోగించాలి. రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను రోజుకు 1 లేదా 2 గ్లాసులు మాత్రమే తాగాలి. అధికంగా తాగకూడదు. మరీ చల్లగా లేదా వేడిగా ఉండే నీళ్లను రాగి పాత్రలో నిల్వ ఉంచకూడదు. దీని వల్ల ఆ నీళ్లు విషంగా మారే ప్రమాదం ఉంటుంది. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ రాగి పాత్రలోని నీళ్లను తాగితే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# అకస్మాత్తుగా లేచి నిలబడితే తలతిరుగుతోందా?

### బీపీ తగడమే దీనికి కారణమని తెలుసా

ఇంటర్నెట్ డెస్క్: కుర్చీల్లో కూర్చొన్న వారు లేదా బెడ్‌పై పడుకున్న వారు లేచి నిలబడగానే తలతిరిగినట్టు అనిపిస్తుంది. తూలినట్టు అనిపిస్తుంది. కొందరిలో చూపు మసకబారినట్టు కూడా ఉంటుంది. అకస్మాత్తుగా బీపీ పడిపోవడమే ఇందుకు కారణమని వైద్యులు చెబుతున్నారు. వైద్య పరిభాషలో దీన్ని ఆర్థోస్టాటిక్ హైపోటెన్షన్ అని పిలుస్తారు (%ఎర్రీశీస జూతీవం-ంబతీవ నతీశీజూ శీఅ ఝఅఅఅస్త్ర).

**ఏమిటీ హైపోటెన్షన్..**

సడెన్‌గా నిలబడిన సందర్భాల్లో గురుత్వాకర్షణ వల్ల రక్తం కాళ్లవైపు వేగంగా ప్రవహిస్తుంది. ఫలితంగా గుండె, మెదడుకు రక్త సరఫరా తగ్గుతుంది. బీపీ తగ్గుతుంది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. రక్తనాళాలు కుంచించుకుంటాయి. ఇవన్నీ అప్పటికప్పుడు జరిగిపోతాయి కాబట్టి



చాలా సందర్భాల్లో ఎలాంటి ఇబ్బంది ఉండదు. కొన్ని సమయాల్లో మాత్రం ఈ ప్రతిస్పందనలు ఆలస్యం కావడం లేదా తగినంత లేకపోవడం వల్ల బీపీ తగ్గినట్టు అనిపిస్తుంది.

వృద్ధులు, నీరు తగినంత తాగని వారిలో ఆర్థోస్టాటిక్ హైపోటెన్స్ ముప్పు ఎక్కువని వైద్యులు చెబుతున్నారు. కొన్ని రకాల ఔషధాల వల్ల కూడా ఈ సమస్య వస్తుందని అంటున్నారు. ఈ తరహాలో బీపీ తగ్గినప్పుడు తలతిరగటం, అలసటగా అనిపించడం, నీరసం వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటే ఒక్కోసారి మూర్ఛ కూడా వస్తుంది.

**నివారణ ఇలా..**

ఈ పరిస్థితి తలెత్తుకుండా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. తగినంత నీరు తాగడం వల్ల ఈ సమస్య చాలా తగ్గుతుంది. వృద్ధులు నెమ్మదిగా లేచి నిలబడితే కూడా ముప్పు తగ్గుతుంది. ఇక స్టాకింగ్స్ వంటి కంప్రెషన్ దుస్తులు ధరించడం కూడా కొంత సాంత్వన కలిగిస్తుంది. రక్తప్రసరణను మెరుగుపరిచే ఆహార నియమాలను పాటించాలి. ఇక తరచూ ఇలాంటి సమస్య ఎదురవుతున్న వారు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.

# సీతాఫలాలను అసలు ఎవరు తినకూడదు

## వీటిని తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

సీజనల్ పండ్లు అంటే సహజంగానే చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. మనకు ఏడాదిలో వచ్చే ఆయా సీజన్లలో పలు రకాల పండ్లు లభిస్తుంటాయి. వాటిని తింటే ఎన్నో పోషకాలను, ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇక అలాంటి పండ్లలో సీతాఫలాలు కూడా ఒకటి. ఇవి ఈ సీజన్‌లో అధికంగా లభిస్తుంటాయి. వీటిని చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇవి ఎంతో తియ్యగా అద్భుతమైన రుచిని కలిగి ఉంటాయి. సీతాఫలాల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్, కారెనోయిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. సీతాఫలాల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఇన్‌ఫెక్షన్లతోపాటు దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి.

**మలబద్దకానికి చెక్..**

సీతాఫలాల్లో లుటీన్, జియాజాంతిన్ అనే పోషకాలు ఉంటాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. డిజిటల్ తెరలను చూడడం వల్ల కళ్లపై పడే నీలి కిరణాల ప్రభావం తగ్గుతుంది. అలాగే సూర్యుని నుంచి విడుదలయ్యే అతినీలలోహిత కిరణాల బారి నుంచి కూడా కళ్లకు రక్షణ లభిస్తుంది. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అదేవిధంగా వృద్ధాప్యంలో కళ్లలో శుక్లాలు ఏర్పడకుండా ఉంటాయి. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. విటమిన్ సి వల్ల శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. దీంతో చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. సీతాఫలాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.



**బీపీ తగ్గేందుకు..**

ఈ పండ్లలో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తాయి. శరీరంలోని ద్రవాలను సమతుల్యంలో ఉంచుతాయి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. శరీరంలో సోడియం స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ తగ్గుతుంది. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. సీతాఫలాల్లో అనేక బి కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. ఇవి నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మెదడు యాక్టివ్‌గా, ఉత్సాహంగా పనిచేసేలా చేస్తాయి. దీని వల్ల మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గుతాయి. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. ఈ పండ్లను తింటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. దీని వల్ల యాక్టివ్‌గా ఉంటారు, ఉత్సాహంగా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి.

**ఎవరు తినకూడదు..?**

సీతాఫలాలను 100 గ్రాముల మోతాదులో తింటే సుమారుగా 101 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 25 గ్రాములు, సహజసిద్ధమైన చక్కెరలు 12.7 గ్రాములు, ఫైబర్ 2.4 గ్రాములు, ప్రోటీన్లు 1.7 గ్రాములు ఉంటాయి. అధిక మొత్తాల్లో విటమిన్లు సి, బి6, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్ కూడా ఉంటాయి. ఇక సీతాఫలాలను ఎవరైనా సరే తినవచ్చు. కానీ డయాబెటిస్ ఉన్నవారు అధికంగా తినకూడదు. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటే 50 గ్రాముల మోతాదులో లేదా ఒక పండును తినవచ్చు. షుగర్ నియంత్రణలో లేకపోతే ఈ పండ్లను తినకూడదు. అలాగే బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు కూడా ఈ పండ్లకు దూరంగా ఉంటే మంచిది. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ సీతాఫలాలను తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి.

# నేడు భారత్, పాకిస్థాన్ ఆసియా కప్ ఫైనల్

## జట్టు విజయానికి కీలకం కానున్న ముగ్గురు ఆటగాళ్ళు

ఆసియా కప్ చివరి దశకు చేరుకుంది. భారత్, పాకిస్థాన్ మధ్య ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ నేడు జరగనుంది. ఈ క్రమంలో ఈ ముగ్గురు ఆటగాళ్లు బాగా ఆడితేనే పాకిస్థాన్ పై జరిగే ఆసియా కప్ ఫైనల్ లో భారత్ గెలుస్తుందని చెబుతారు. ఆసియా కప్ 2025 సిరీస్ చివరి దశకు చేరుకుంది. సెప్టెంబర్ 9న ప్రారంభమైన ఆసియా కప్ నేటితో ముగుస్తుంది. భారత్, పాకిస్థాన్ జట్లు ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు జరిగిన లీగ్ మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ జట్టును రెండుసార్లు టీమ్ఇండియా మట్టికరిపించింది. బంగ్లాదేశ్, శ్రీలంక టీమ్స్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించాయి. నేడు జరగనున్న ఫైనల్ మ్యాచ్ లో పాకిస్థాన్‌తో టీమ్ఇండియా తలపడనుంది. ఈ మ్యాచ్ నేటి రాత్రి 8 గంటలకు ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ రెండుసార్లు తలపడ్డాయి. రెండు సార్లు, భారతదేశం రెండవ స్థానంలో బ్యాటింగ్ చేసి ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా గెలిచింది. ఈ విషయంలో భారతదేశం వరుసగా మూడవ ఆదివారం పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈ సిరీస్‌లో పాకిస్తాన్ చాలా సాధారణ ప్రదర్శన కనబరిచినప్పటికీ, T20 మ్యాచ్‌లలో ఏదైనా జరగవచ్చు కాబట్టి ఫైనల్‌పై అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఆ విషయంలో భారత జట్టు గతంలో ఆడిన రెండు మ్యాచ్‌ల మాదిరిగా ఇది అంత సులభం కాదని చాలా మంది అంటున్నారు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా గాయపడినట్లు వార్తలు వస్తున్నందున , ఎవరు ఆడతారనేది పెద్ద ప్రశ్న. అలాంటప్పుడు, రేపటి ఫైనల్‌లో భారత జట్టు విజయానికి ఈ ముగ్గురు ఆటగాళు ్ళ కీలకం అవుతారు. ఆ ముగ్గురు బాగా ఆడకపోతే, భారతదేశం ఓడిపోయే అవకాశాలు పెరుగుతాయి. ఓపెనింగ్ పొజిషన్‌లో ఆడుతున్న సంజూ శామ్సన్, ఈ సిరీస్‌లో నంబర్ 5 ఆటగాడిగా కొత్త స్థానంలో ఆడనున్నాడు. శ్రీలంకతో జరిగిన గత మ్యాచ్‌లో తన సాధారణ దూకుడు ఆటను ఆడిన తర్వాత అతని ఆత్మవిశ్వాసం పెరిగింది. భారత జట్టు మిడిల్ ఆర్డర్ పరుగులు చేస్తేనే పాకిస్థాన్‌పై పెద్ద స్కోరు సాధించగలదు. ఛేజింగ్‌తో పాటు, పాకిస్థాన్‌ను నియంత్రించగల లక్ష్యాన్ని నిర్దేశించడం మిడిల్ ఆర్డర్ డ్యూటీ కూడా. కాబట్టి, రేపటి మ్యాచ్‌లో సంజు సామ్సన్ పెద్ద పరుగులు సాధించాల్సి ఉంటుంది. కెప్టెన్ సూర్యకుమార్ గత కొన్ని సిరీస్‌లలో స్థిరంగా ఆటను కనబరచడం లేదు. సమస్య ఏమిటంటే అతను తనకు సాధారణంగా ఉండే షాట్లను కొట్టలేకపోయాడు. అసాధారణ ఆటగాడిగా పేరుగాంచిన సూర్యకుమార్ ప్రస్తుతానికి ఆ షాట్లను కొట్టడానికి ఇబ్బంది పడుతున్నట్లు చూడటం కష్టం. టాప్ ఆర్డర్‌లో అభిషేక్, శుభ్‌మాన్ విఫలమైతే పరుగులు సాధించాల్సి వస్తుంది. సూర్యకుమార్ కూడా నిరంతరం విఫలమైతే, అది పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉంటుంది. మ్యాచ్‌లో బుమ్రా ఖచ్చితంగా ఆడతాడు. కానీ అర్ష్‌దీప్ సింగ్ ఆడటం సందేహాస్పదంగా ఉంది. భారత జట్టు ఆల్ రౌండర్‌ను వదులుకుంటేనే అర్ష్‌దీప్ సింగ్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చవచ్చు. అర్ష్‌దీప్ లేకుండా బుమ్రా మాత్రమే ఆడుతున్నట్లయితే, పవర్‌ప్లేలో బుమ్రా 3 ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంది. హార్దిక్ 1, అక్షర్ 1, బుమ్రా 3, వరుణ్ 1 కలయికతో భారత జట్టు పవర్‌ప్లేలో బౌలింగ్ చేస్తోంది. ఇందులో హార్దిక్ 2 ఓవర్లు బౌలింగ్ చేయగలడు. అదే సమయంలో, వారు శ్రీలంక మ్యాచ్‌లో పవర్‌ప్లేలో బౌలింగ్ చేయని వరుణ్ చక్రవర్తిని పవర్‌ప్లేలో బౌలింగ్ చేస్తారు. రేపు పవర్‌ప్లేలో వరుణ్ చక్రవర్తి బౌలింగ్ చేసినా చేయకపోయినా, అతను నిలకడగా పరుగులు ఇచ్చి 2-3 మిడిల్ ఆర్డర్ వికెట్లు తీస్తే, భారత జట్టు గెలవడం ఖాయం.



### అభిషేక్, హార్దిక్‌కు గాయాలు!

ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత్ పాకిస్థాన్‌తో ఆదివారం తలపడనున్న నేపథ్యంలో టీమ్ఇండియాకు గాయాల రూపంలో ఊహించని షాక్ తగిలినట్లు వార్తలు వస్తున్నాయి. భారత్‌కు కీలకమైన ఇద్దరు ఆటగాళ్లు ఓపెనర్ అభిషేక్ శర్మ, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య గాయాల కారణంగా ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. అయితే వీరిద్దరూ ఫైనల్‌కు అందుబాటులో ఉంటారని బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తెలిపారు. శ్రీలంకతో జరిగిన సూపర్ 4 చివరి మ్యాచ్‌లో భారత్ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అయితే ఆ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఫీల్డింగ్‌కు రాకపోవడం, హార్దిక్ పాండ్య కేవలం ఒక్క ఓవర్ మాత్రమే వేసి అటుపై బౌలింగ్‌కు రాకపోవడం అభిమానుల్లో సందేహాలు రేకెత్తించింది. దీనిపై స్పష్టతనిచ్చిన మోర్కెల్, చిన్నపాటి క్రాంప్స్ వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తిందన్నారు. 'హార్దిక్‌కు దుబాయ్ వాతావరణం ఇబ్బందిగా మారింది. కండరాలు పట్టేయడంతో మళ్లీ బౌలింగ్ చేయలేదు. కానీ అది పెద్ద గాయం కాదు. అభిషేక్ కూడా క్రాంప్స్ కారణంగానే ఫీల్డింగ్‌కు రాలేకపోయాడు. వీరిద్దరూ త్వరగానే కోలుకుని ఫైనల్ కోసం సిద్ధంగా ఉంటారు' అని మోర్కెల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ఫైనల్ మ్యాచ్‌కు కేవలం ఒక్కరోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో ప్రత్యేకమైన ట్రైనింగ్ సెషన్ ఏర్పాటు చేయడం లేదని, ఆటగాళ్లకు మసాజ్, రిలాక్సేషన్ సెషన్లు మాత్రమే ఉంటాయని మోర్కెల్ చెప్పారు. పాకిస్థాన్‌కు భారత్ కంటే అదనంగా ఒక రోజు విశ్రాంతి దక్కిన నేపథ్యంలో, టీమ్ ఇండియా ఆటగాళ్లు ఎక్కువగా శ్రమపడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఫైనల్ మ్యాచ్‌లో భారత్ పూర్తిస్థాయిలో బరిలో దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిమానులు మాత్రం అభిషేక్, హార్దిక్‌లు ఫిట్‌గా ఉండాలని ఆశిస్తున్నారు. క్రికెట్‌లో భారత్ పాక్ మ్యాచ్‌కు ఉన్న క్రేజే వేరు. అదే మల్టీనేషనల్ టోర్నమెంట్‌లో ఈ దాయాదులు ఫైనల్‌లో తలపడితే అంతే సగతులు ఇక. ఆసియా కప్‌లో భాగంగా సెప్టెంబర్ 28న ఆదివారం భారత్- పాక్ టైటిల్ ఫైట్‌లో తలపడనున్నాయి. అయితే ఆసియా కప్‌నకు చాలా పెద్ద చరిత్రే ఉంది. 1984లో ఈ టోర్నమెంట్‌ను తొలిసారి నిర్వహించగా, అప్పటినుంచి దాదాపు 16 ఎడిషన్‌లు పూర్తి చేసుకుంది. ప్రతీ ఎడిషన్?లో భారత్- పాక్ గ్రూప్ స్టేజ్, సూపర్ 4 దశలో తలపడ్డాయి. ఇందులో భారత్ అత్యధిక సార్లు ఆధిపత్యం ప్రదర్శించింది. కానీ, ఏ ఎడిషన్‌లో కూడా భారత్- పాక్ ఫైనల్‌లో తలపడలేదు. గడిచిన 41 ఏళ్లలో ఆసియా కప్? ఫైనల్‌లో ఇరుదేశాలు తలపడడం ఇదే తొలిసారి. దీంతో ఈ మ్యాచ్? పట్ల క్రికెట్? అభిమానుల్లో ఆసక్తి రేకెత్తింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం పరిణామాల నేపథ్యంలో ఇలాంటి టోర్నమెంట్‌లో పాక్‌ను తుదిపోరులో ఓడించి టైటిల్ నెగ్గడం టీమ్ఇండియాకు ఫుల్ కిక్ ఇస్తుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# పాకిస్థాన్ ఫైనల్‌లో ఓడితే 1.30 కోట్ల నష్టం



ఆసియా కప్ 2025లో ఇప్పటికే ఆరుసార్లు విజయం సాధించిన టీం ఇండియా.. ఇప్పుడు పాకిస్థాన్‌పై మరో విజయం సాధించాలని ఆసక్తిగా ఉంది. రెండు జట్ల మధ్య ఫైనల్ పోరు సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్ రెండుసార్లు పాకిస్థాన్‌ను ఓడించింది. ఇప్పుడు భారత జట్టు పాకిస్థాన్‌పై హ్యాట్రిక్ విజయాలు సాధించడానికి సిద్ధమవుతోంది. పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోతే దాదాపు రూ.1.30 కోట్ల నష్టాన్ని చవిచూడాల్సి రావొచ్చు. ఈ సమయంలో, టీం ఇండియా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మకు రూ.75 లక్షలు సంపాదించే గొప్ప అవకాశం ఉంది. 2025 ఆసియా కప్ గెలిచిన జట్టుకు భారీ మొత్తంలో నగదు అందుతుంది. 2023 ఆసియా కప్‌తో పోలిస్తే ప్రైజ్ మనీ 50 శాతం పెరిగిందని నివేదికలు సూచిస్తున్నాయి. గెలిచిన జట్టుకు దాదాపు రూ. 2.6 కోట్లు (260 మిలియన్స్), ఓడిపోయిన జట్టుకు రూ. 1.3 కోట్లు (130 మిలియన్స్) అందుతాయని నివేదికలు సూచిస్తున్నాయి. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు గెలుచుకున్న ఆటగాడికి రూ. 50 లక్షలు అందుతాయి. ఇంకా, ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు రూ. 20 లక్షలు అందుతాయి.

బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మన్‌కు ఒక్కొక్కరికి రూ. 25 లక్షలు అందుతాయి. అయితే, ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఈ మొత్తాన్ని ధృవీకరించలేదు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ రేసులో టీం ఇండియా ఓపెనర్ అభిషేక్ శర్మ ముందున్నాడు. 2025 ఆసియా కప్‌లో అత్యధిక పరుగులు చేసిన అభిషేక్ శర్మ, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు బలమైన పోటీదారుగా పరిగణిస్తున్నాడు. శర్మ ఇప్పటివరకు టోర్నమెంట్‌లో ఆరు మ్యాచ్‌లు ఆడి, 51.50 సగటుతో 309 పరుగులు చేశాడు. వాటిలో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంక ఆరు మ్యాచ్‌ల్లో 43.50 సగటుతో 261 పరుగులు చేసి రెండవ స్థానంలో ఉన్నాడు. ఇందులో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. అభిషేక్ శర్మకు ఉత్తమ బ్యాట్స్‌మన్ అవార్డు ఖాయమైంది. అతను ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా కూడా ఎంపికయ్యే అవకాశం ఉంది. ఫైనల్ మ్యాచ్‌లో దాదాపు రూ. 75 లక్షలు (సుమారు $7.5 మిలియన్లు) సంపాదిస్తాడు. అయితే, కుల్దీప్ యాదవ్ అభిషేక్‌కు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు కోసం గట్టి పోటీ ఇస్తున్నాడు. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో అతను అత్యధిక వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసిన టీం ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఉత్తమ బౌలర్ అవార్డును గెలుచుకునే అవకాశం ఉంది. యుఎఇకి చెందిన జునైద్ సిద్ధిఖీ తొమ్మిది వికెట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది ఆరు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీసి జాబితాలో మూడవ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో అతను రెండవ స్థానంలో నిలిచే అవకాశం ఉంది.



## భారత ఆర్చర్ శీతల్ దేవి స్వర్ణ పతకం

వరల్డ్ పారా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత ఆర్చర్ శీతల్ దేవి స్వర్ణ పతకం సాధించింది. ఈ విజయంతో సరికొత్త చరిత్రను లిఖించింది. సౌత్‌కొరియాలోని గ్వాంగ్జు వేదికగా జరుగుతున్న వరల్డ్ పారా ఆర్చరీ 2025 ఛాంపియన్‌షిప్‌లో మహిళల వ్యక్తిగత కాంపౌండ్ విభాగంలో శీతల్ దేవి విజేతగా నిలిచి స్వర్ణం పతకం గెలిచింది. పుట్టకతోనే చేతులు లేకున్నా.. శీతల్ దేవి కాళ్లు, నోటి సాయంతో విల్లు విసరగలదు. ఫైనల్లో వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్‌ను శీతల్ దేవి ఓడించింది. ఉత్కంఠగా సాగిన ఈ ఫైనల్లో శీతల్ దేవి 146-143 తేడాతో టర్కీకి చెందిన వరల్డ్ నంబర్ వన్ పారా ఆర్చర్ ఓజ్నూర్ క్యూర్ కీర్తిని ఓడించింది. తొలి రౌండ్ 29-29తో టై కాగా.. రెండో రౌండ్‌లో శీతల్ దేవి మూడు పర్ఫెక్ట్ 10 పాయింట్స్ సాధించి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.ఆ తర్వాత చివరి వరకు అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. ఆఖరి రౌండ్‌లోనూ మూడు సార్లు 10 పాయింట్స్ సాధించి విజయాన్ని ఖాయం చేసుకుంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో శీతల్ దేవి సాధించిన మూడో పతకం ఇది. గతంలో ఆమె దోమన్ కుమార్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం, సరితతో కలిసి మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో సిల్వర్ మెడల్ గెలుచుకుంది. అంతేకాకుండా 2023 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఓస్నూర్ క్యూర్ కీర్తిపై ఎదురైన పరాజయానికి తాజా విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. ఫోకోమెలియా అనే అరుదైన వ్యాధి కారణంగా చేతులు లేకుండా జన్మించిన శీతల్ దేవి ప్రయాణం స్ఫూర్తిదాయకం. 2019లో కిష్త్వార్‌లో జరిగిన యువజన కార్యక్రమంలో భారత సైన్యంలోని రాష్ట్రీయ రైఫిల్స్ ఆమె ప్రతిభను గుర్తించింది. ఆ తర్వాత అభిలాషా చౌదరి, కుల్దీప్ వాధ్వాన్ ఆధ్వర్యంలో శిక్షణను ప్రారంభించింది. తన పాదాలు, నోటిని ఉపయోగించి విల్లును విసరడం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. దాంతో త్వరగానే అంతర్జాతీయ స్థాయిలో ఆడే అవకాశం దక్కింది.ఆసియా పార్ గేమ్స్ 2022లో శీతల్ దేవి రెండు స్వర్ణాలు, ఒక రజత పతకం సాధించింది. పారిస్ పారాలింపిక్స్ 2024లో మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం గెలుచుకున్న అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ఈ విజయాలతో ఆమెకు అత్యున్నత క్రీడా పురస్కారమైన అర్జున అవార్డు దక్కింది. బీబీసీ ఎమర్జింగ్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ 2024ను కూడా శీతల్ దేవి గెలుచుకుంది.

## శ్రీలంకతో మ్యాచ్‌ను ఫైనల్‌గానే భావించా

**టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్**



ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత్, పాకిస్థాన్‌ను ఢీకొట్టేందుకు సిద్ధమైంది. అయితే అంతకుముందు జరిగిన సూపర్-4 చివరి మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడింది. ఉత్కంఠగా సాగిన ఈ పోరు సూపర్ ఓవర్‌కు చేరగా భారత్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్‌కు సన్నాహకంగా భావించిన ఈ మ్యాచ్‌లో శ్రీలంక నుంచి టీమ్ఇండియాకు గట్టి పోటీ ఎదురైంది. ఇప్పటివరకు ఈ టోర్నీలో పెద్దగా పోటీ లేకపోవడంతో శ్రీలంక దాదాపు గెలిచేలా కనిపించింది. అయితే చివర్లో అర్ష్‌దీప్ సింగ్ వేసిన సూపర్ ఓవర్ మ్యాజిక్‌తో భారత్ విజయాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన సహచరులపై ప్రశంసలు కురిపించడమే కాకుండా, ఫైనల్ సన్నద్ధతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌ను తాను ఫైనల్‌గానే భావించానని సూర్యకుమార్ యాదవ్ వెల్లడించాడు. "రెండో ఇన్నింగ్స్ సగం ముగిసిన తర్వాత మా ఆటగాళ్లు పుంజుకున్న తీరు అద్భుతం. దీన్ని సెమీఫైనల్‌గా ఆడాలని వారికి చెప్పా. అదే జోష్‌తో మ్యాచ్‌ను ముగించాం. బ్యాటింగ్‌లో మంచి ఆరంభం లభించాక మిడిల్ ఓవర్లలో తిలక్ వర్మ, సంజు శాంసన్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు" అని సూర్య ప్రశంసించాడు. బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన అర్ష్‌దీప్‌పై ప్రత్యేకంగా మాట్లాడాడు. "అర్ష్‌దీప్ సత్తా ఏంటో మనందరికీ తెలుసు. గత మూడేళ్లుగా అతడు టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్‌లోనూ అదరగొట్టాడు. అతడికంటే మరెవరు సూపర్ ఓవర్‌ను ఇంత అద్భుతంగా వేయగలరు?" అని ప్రశంసల వర్షం కురిపించాడు. శ్రీలంకతో మ్యాచ్ సందర్భంగా కొందరు ఆటగాళ్లు కండరాలు పట్టేయడంతో ఇబ్బందిపడినట్లు సూర్య వెల్లడించాడు. "వారు తప్పకుండా ఆదివారం నాటి ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధంగా ఉంటారని భావిస్తున్నా. శ్రీలంకతో ఎంత దూకుడుగా ఆడామో ఫైనల్‌లోనూ అదే దూకుడు ప్రదర్శిస్తాం. మా కుర్రాళ్ల నుంచి నేను కోరుకొనేది ఒక్కటే! వారి ప్రణాళికలను అనుకున్నట్లుగా అమలుచేయండి. స్పష్టతతో ఉండండి, నిర్భయంగా ఆడేయండి. ఫైనల్‌లో ఆడబోతున్నందుకు సంతోషంగా ఉంది" అని సూర్య విశ్వాసం వ్యక్తం చేశాడు.శ్రీలంక యువ ఆటగాడు దునిత్ వెల్లలాగేకు ఇటీవల పితృవియోగం కలిగింది. ఆసియా కప్‌లో ఆడుతున్నప్పుడే అతడి తండ్రి గుండెపోటుతో కన్నుమూశారు. అంత్యక్రియలకు వెళ్లి వచ్చిన దునిత్ వెంటనే జట్టుతో చేరాడు. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు బెంచ్‌కే పరిమితమయ్యాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా వెల్లలాగే వద్దకు వెళ్లి మాట్లాడి ఓదార్చాడు. సూర్య ఆడిన ఈ మాటలు, ఓదార్చే వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దిలా ఉండగా ఆసియా కప్‌లో భాగంగా శ్రీలంకతో జరిగిన సూపర్ ఓవర్ మ్యాచ్‌లో భారత్ సత్తా చాటింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 202/5 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. అనంతరం మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లడంతో ఫలితం తేలింది. సూపర్ ఓవర్‌లో అర్ష్‌దీప్ 5 బంతుల్లో కేవలం 2 పరుగులే చేసి 2 వికెట్లు తీశాడు. ఆ తర్వాత భారత్ తరఫున బ్యాటింగ్ వచ్చిన కెప్టెన్ సూర్య కుమార్ తొలి బంతికే 3 పరుగులు చేయడంతో భారత్ విజయం సాధించింది.



# ది ప్యారడైజ్ మూవీలో మోహన్‌బాబు

కథానాయకుడు నాని – దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి ది ప్యారడైజ్ మూవీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. 'ది ప్యారడైజ్' అంటూ విభిన్న కథతో రానున్నారు. ఈ సినిమాలో అగ్ర నటుడు మోహన్ బాబు ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో మోహన్‌బాబు 'శికంజ మాలిక్'గా కనిపించనున్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ లుక్‌లో మోహన్‌బాబు కనిపిస్తున్నారు. ఆయన పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నట్లు– చిత్రబృందం తెలిపింది. ఇక ఇందులో నాని కూడా ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే. నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతోపాటు–... మొత్తం 8 భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. తిరుగుబాటు–, నాయకత్వంతో పాటు– తల్లీకొడుకుల అనుబంధం కథకు కీలకంగా నిలవనున్నట్లు– ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది.




# గాడ్ ఆఫ్ ఫియర్...దేవర-2పై అధికారిక ప్రకటన

యంగ్ –టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన చిత్రం దేవర. గతేడాది సెప్టెంబర్ 27న రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి కొరటాలకు సూపర్ కంబ్యాక్ సినిమాగా నిలిచింది. అలాగే బాలీవుడ్ హాట్ బ్యూటీ– జాన్వీ కపూర్ కు టాలివుడ్ లో తొలి సినిమాతోన బ్లాక్ బస్టర్ ను తన ఖాతలో వేసుకుంది. రాజమౌళి సెంటిమెంట్ ను సైతం బ్రేక్ చేసిన హీరోగా ఎన్టీఆర్ సెన్సేషన్ చేసారు. కాగా ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని గతంలోనే ప్రకటించారు. అయితే ఎన్టీఆర్ లైనప్ ను పరిశీలిస్తే దేవర 2 ఉండదనే చర్చ నడించింది. కానీ ఎట్టి పరిస్థితుల్లో దేవర 2 ఉంటుందని ప్రకటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇదిలా ఉండగా నేడు ఈ సినిమా రిలిజ్ అయి సంవత్సరం అయిన సందర్భంగా దేవర 2 గురించి కీలక ప్రకటన చేసారు మేకర్స్. ఈ సారి గాడ్ ఆఫ్ ఫియర్ రాబోతున్నాడు దేవర 2 కు రెడీ అవండి అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ ప్రకటనతో నందమూరి ఫ్యాన్స్ జోష్ రెట్టింపయింది. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత జైలర్ డైరెక్టర్ నెల్సన్ తో సినిమా చేయాల్సి ఉంది. అలాగే త్రివిక్రమ్ తో కూడా సినిమా చేయబోతున్నాడు. మరి ఈ గ్యాప్ లో దేవర 2 ను ఎన్టీఆర్ ఎప్పుడు స్టార్ట్ చేస్తాడో చూడాలి. మరోవైపు దర్శకుడు కొరటాల దేవర 2 స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు.

# శరవేగంగా లెనిన్ చిత్రీకరణ

## శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ బోర్సే



అఖిల్ అక్కినేని హీరోగా వస్తున్న చిత్రం లెనిన్. వినరో భాగ్యం విష్ణు కదా ఫేమ్ మురలీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ లెనిన్ గ్లిమ్స్ సినిమాపై ఆడియెన్స్ లో క్యూరియాసిటిని పెంచింది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా మొదట శ్రీలీలను తీసుకున్నారు మేకర్స్. కొంత పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కానీ బాలీవుడ్ సినిమా కోసం లెనిన్ కు డేట్స్ ఇవ్వడంలో డిలే చేస్తుండడంతో ఆమెను ఈ సినిమా నుండి తప్పించి ఆ పోర్షన్ ను రీ షూట్ చేసారు మేకర్స్. శ్రీలీలతో కేవలం ఎనిమిది రోజుల షూట్ మాత్రమే చేసారు. ఆమె ప్లేస్ లో భాగ్యశ్రీ బోర్స్ ని అఖిల్ సరసన హీరోయిన్ గా తీసుకున్నారు. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది, చివరి షెడ్యూల్ ఈ నెలలో ప్రారంభమవుతుంది. -క్లైమాక్స్ సన్నివేశాలతో పాటు- ప్యాచ్ వర్క్‌ను అక్టోబర్ నాటికి ఫినిష్ చేసేలా షెడ్యూల్ ప్లాన్ చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది నవంబరు 17న లెనిన్ ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్టు- తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే షూటింగ్ ను జెట్ స్పీడ్ లో చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని అఖిల్ పట్టుదలగా ఉన్నాడు.



# ట్రిపుల్ ఎక్స్.. సీక్వెల్‌లో దీపికా పడుకొణె

తుపాకులు.. అమ్మాయిలు.. రెండూ ఒకటే. ధైర్యంగా ప్రపంచాన్ని ఎదుర్కొంటాయి అంటూ 'ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' అనే తన తొలి హాలీవుడ్ సినిమాతో అదరగొట్టింది బాలీవుడ్ తార దీపికా పదుకొణె. డీజే కరుసో తెరకెక్కించారు. ఈ స్పై యాక్షన్ చిత్రంలో విన్ డీసెల్, నినా డోబ్రేవ్, రూబీ రోజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2017లో విడుదలై భారీ వసూళ్లతో రికార్డు సృష్టించిన ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ రాబోతున్నట్లు– తెలుస్తోంది. ఇందులో కూడా దీపికా పదుకొణె భాగం కానున్నట్లు– సమాచారం. ఈ కొనసాగింపు సినిమా చిత్రీకరణను దీపిక కోరిక మేరకు ముంబయిలో ప్రారంభించాలని సన్నాహాలు చేస్తుంది చిత్రబృందం. తన కుమార్తె కోసం ఆమె ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలో దీనికి సంబంధించిన వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నారని దీపిక సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి మరోసారి హాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్న ఆమె సందడి ఎలా ఉంటుందో చూడాలంటే కొన్ని రోజులు ఎదురుచూడాల్సిందే.



# ఈ అవకాశం కలలో కూడా ఊహించలేదు

## కాంతారా చాప్టర్-1 నటి రుక్మిణీ వసంత్

'కాంతార చాప్టర్ 1'లో నటించే అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదని నటి రుక్మిణీ వసంత్ అన్నారు. 'కాంతార చాప్టర్ 1'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి రుక్మిణి వసంత్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఇదంతా ఆయన నా ప్రీమియర్స్ చూసి ఇందులో ఛాన్స్ ఇచ్చారని నేను భావిస్తున్నా. కాంతార టీ–మ్ నాకు ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ సినిమా 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ. అప్పటి పరిస్థితులకు తగినట్లు– వాటిని అర్థం చేసుకుంటూ నటించాలి. అలాగే దీనికోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించింది. కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశానని రుక్మిణి తెలిపారు. కొన్ని సందర్భాల్లో రిషబ్ శెట్టిని చూసి ఆశ్చర్యపోయినట్లు– తెలిపారు. నటు–డిగా, దర్శకుడిగా ఆయన ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారని ప్రశంసలు కురిపించారు. ఇక తాను ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. తాను కెరీర్‌లో ఏ ఆఫర్‌నూ వదులుకోలేనని చెప్పారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463